హిండెన్‌బర్గ్-2 దెబ్బ

నష్టాల్లో అదానీ గ్రూప్ షేర్లు • మెజారిటీ స్టాక్స్ డీలా

ఒక దశలో రూ.1.13 లక్షల కోట్ల సంపద ఆవిరి • సెబీ చీఫ్ రహస్య పెట్టుబడుల కలకలం

మున్ముందు మరిన్ని భారతీయ సంస్థలపై అమెరికా షార్ట్-సెల్లర్ల గురి?

న్యూఢిల్లీ, ఆగస్టు 12: దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ షేర్లు మరోమారు మూకుమ్మడిగా కుప్పకూలాయి. శనివారం మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్ దంపతులపై అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఈక్విటీ మార్కెట్లు షేక్ అయ్యాయి. ఈ క్రమంలోనే ఆరంభంలో భారీ నష్టాల దిశగా సూచీలు పయనించాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన 10 సంస్థల షేర్లు పెద్ద ఎత్తున క్షీణించాయి. ఫలితంగా అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఒక్కసారిగా దాదాపు రూ.1.13 లక్షల కోట్లు (13.4 బిలియన్ డాలర్లు) హరించుకుపోయింది. అయితే సమయం గడుస్తున్నకొద్దీ అటు సూచీలు, ఇటు షేర్లు తిరిగి కోలుకున్నాయి. అయినప్పటికీ మెజారిటీ షేర్లు నష్టాలకే పరిమితం కావడం గమనార్హం. అంబుజా సిమెంట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ స్వల్పంగా లాభపడ్డాయి. మిగతా 8 షేర్లు 4.14 శాతం నుంచి 0.65 శాతం మేర దిగజారాయి. దీంతో ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు రూ.22,064 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక మొత్తంగా చూసినట్లైతే బీఎస్‌ఈలోని 11 అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ రూ.17 లక్షల కోట్లపైనే. కాగా, సెబీ చీఫ్ మాధవి పురి, ఆమె భర్త ధవల్ బచ్.. బెర్ముడా, మారిషస్‌ల్లోని ఫండ్లలో పెట్టుబడులు పెట్టారని, అవి అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ కనుసన్నల్లో నడుస్తున్నవంటూ హిండెన్‌బర్గ్ ఓ 'విజిల్‌బ్లోయర్' డాక్యుమెంట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అదానీ గ్రూప్ అక్రమాలపై సెబీ విచారణ తూతూ మంత్రంగా సాగిందని ఆరోపించిన సంగతీ విదితమే. అయితే వీటిని ఆదివారం బచ్ దంపతులు కొట్టిపారేశారు. అదానీ గ్రూప్ సైతం వీరితో తమకెలాంటి వాణిజ్య సంబంధాల్లేవని స్పష్టం చేసింది. గత ఏడాది జనవరిలో అదానీ గ్రూప్ అక్రమాలకు పాల్పడిందంటూ హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదిక.. భారతీయ స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం సృష్టించినది తెలిసిందే. అదానీ కంపెనీల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయింది.

భారతీయ సంస్థలపైనే గురి?

ఏడాదిన్నర క్రితం అదానీ గ్రూప్ ప్రధాన లక్ష్యంగా తొలి రిపోర్టును విడుదల చేసిన హిండెన్‌బర్గ్.. ఇప్పుడు దానికి కొనసాగింపుగా రెండో నివేదికను తెచ్చింది. ఈ నేపథ్యంలో ఈ తరహా రిపోర్టులు మరిన్ని భారతీయ సంస్థలపై రావచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ వంటి ఇంకొందరు అమెరికా షార్ట్-సెల్లర్లు ఈ దిశగా రిసెర్చ్ చేస్తున్నారన్న అభిప్రాయాలను వారు వెల్లడిస్తుండటం సర్వత్రా ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. మొత్తానికి భారతీయ సంస్థలపైనే షార్ట్-సెల్లర్ల గురి ఉందన్నది స్పష్టంగా తెలుస్తున్నది. దీంతో బడా కార్పొరేట్ కంపెనీల్లో ప్రకంపనలు మొదలవుతున్నాయి. మార్కెట్ అక్రమాలు, డొల్ల కంపెనీలు, నిధుల గోల్‌మాల్, కేంద్ర ప్రభుత్వ పెద్దలు-ఉన్నతాధికారుల హస్తం అన్నింటిపైనా షార్ట్-సెల్లర్లు ఆరా తీస్తున్నట్టు సమాచారం.

స్వల్ప నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 56.99 పాయింట్లు పడిపోయి 79,648.92 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ 20.50 పాయింట్లు కోల్పోయి 24,347 వద్ద స్థిరపడింది. అయితే ఒకానొక దశలో సెన్సెక్స్ 479.78 పాయింట్లు, నిఫ్టీ 155.40 పాయింట్లు దిగజారాయి. సెన్సెక్స్ షేర్లలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్, ఎస్బీఐ, నెస్లే షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. రంగాలవారీగా యుటిలిటీస్, ఎఫ్ఎంసీజీ నిరాశపర్చాయి. ఆసియా మార్కెట్లలో కొరియా, హాంకాంగ్ లాభాల్లో, చైనా నష్టాల్లో ముగిశాయి.

రిస్క్‌లో ఎంఎఫ్ పెట్టుబడులు!

అదానీ సంస్థల్లోకి రూ.42వేల కోట్లు

హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ సంస్థల షేర్లలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పెట్టిన పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయిప్పుడు. ముఖ్యంగా రిటైల్ మదుపరుల్లో టెన్షన్ మొదలైంది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన మొత్తం 11 అదానీ గ్రూప్ సంస్థల్లో ఎన్డీటీవీ మినహా మిగతా 10 కంపెనీల్లో మ్యూచువల్ ఫండ్స్ ద్వారా జరిగిన పెట్టుబడులు వాల్యూ రిసెర్చ్ వివరాల ప్రకారం ఈ ఏడాది జూలై ఆఖరు నాటికి రూ.41,814 కోట్లుగా ఉన్నాయి. అయితే టాప్-5 సంస్థల్లోని పెట్టుబడులే రూ.41వేల కోట్లుగా ఉండటం గమనార్హం. ఇందులో అత్యధికంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో రూ.13,024 కోట్ల మేర ఉన్నాయి. అత్యల్పంగా సంఘీ ఇండస్ట్రీస్ రూ.5.95 కోట్లుగా ఉన్నాయి.

మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు	విలువ (రూ.కోట్లలో)
అదానీ పోర్ట్స్	13,024.22
అంబుజా సిమెంట్స్	8,999.25
ఏసీసీ	7,668.38
అదానీ ఎంటర్‌ప్రైజెస్	7,290.63
అదానీ పవర్	4,027.77

HINDENBURG RESEARCH

బీఎస్‌ఈలో అదానీ షేర్ల నష్టాలు (%)

సంస్థ	ఆరంభంలో	ముగింపులో
అదానీ ఎనర్జీ సొల్యూషన్స్	17	3.70
అదానీ టోటల్ గ్యాస్	13.39	4.03
ఎన్డీటీవీ	11	3.08
అదానీ పవర్	10.94	0.65
అదానీ గ్రీన్ ఎనర్జీ	6.96	1.12+
అదానీ విల్మర్	6.49	4.14
అదానీ ఎంటర్‌ప్రైజెస్	5.50	1.09
అదానీ పోర్ట్స్	4.95	2.02
అంబుజా సిమెంట్స్	2.53	0.55+
ఏసీసీ	2.42	1.55

'వాణిజ్య దౌత్యవేత్తలు కీలకం'

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): ప్రపంచ మార్కెట్‌లో వాణిజ్య దౌత్యవేత్తల పాత్ర కీలకంగా మారిందని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయల్ అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో 'విదేశీ వాణిజ్యం-పెట్టుబడులు' అంశంపై ఓ అవగాహన కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ నెల 30దాకా జరిగే ఈ కార్యక్రమానికి ఈజిప్టు నుంచి 14 మంది అగ్రశ్రేణి దౌత్యవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోయల్ మాట్లాడుతూ.. గ్లోబల్ మార్కెట్‌లో తాజా పోకడలు నిపుణుల అవసరాన్ని పెంచుతున్నాయన్నారు. దేశాల మధ్య దౌత్య, రాజకీయ సంబంధాలను పెంపొందించడంలో భౌగోళిక, వ్యూహాత్మక పరిస్థితులూ ప్రధానమేనన్నారు. కార్యక్రమంలో సీఐఎస్ హెడ్ డాక్టర్ మాధవి రావులపాటి తదితరులు పాల్గొన్నారు.

బీటీలో భారతీ గ్లోబల్‌కు 24.5% వాటా

డీల్ విలువ రూ.33,500 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 12: బ్రిటన్‌కు చెందిన బహుళజాతి టెలికం సంస్థ బీటీ గ్రూప్‌లో సునీల్ భారతీ మిట్టల్‌కు చెందిన భారతీ గ్లోబల్‌కు 24.5 శాతం వాటా దక్కుతున్నది. డీల్ విలువ దాదాపు రూ.33,500 కోట్లు (4 బిలియన్ డాలర్లు). కాగా, బీటీ గ్రూప్‌లోని ఆల్టీస్ నుంచి 9.99 శాతం వాటాను వెంటనే కొనేస్తున్న భారతీ.. మిగతా వాటాను రెగ్యులేటరీ అనుమతులు వచ్చాక సొంతం చేసుకోనున్నది. అధిక రుణ భారం నేపథ్యంలోనే ఈ వాటాను ఆల్టీస్ అమ్ముకుంటున్నది. ఇదిలావుంటే టాటా, మహీంద్రా, వెల్స్పన్ తర్వాత బ్రిటీష్ సంస్థల్లో వాటాలను పొందిన భారతీయ సంస్థగా భారతీ ఎంటర్‌ప్రైజెస్ నిలిచింది.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,5.45,9.15 కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.00,9.15

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.45
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00PM
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.00,9.15
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 10.00,2.00,6.00,10.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,2.00,6.00,10.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,7.00,11.00
PVR పీవీఆర్- ఎర్రమంజిల్ 11.20,6.30,10.30
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 10.00,2.00,6.00,10.00
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి 10.00,11.00,6.00,10.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,2.30,6.30,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.15,2.30,5.00, 6.30,9.00,10.10
INOX సత్యవెక్షిస్ మాల్ - కవాడిగూడ 11.00,1.40,5.40,9.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.00,3.05,6.00,10.00
AMR ఎఎంఆర్- మౌలాలి 11.00,2.30,6.00,9.30
MOVIETIME ప్లాటినమ్- అమీర్‌పేట్ 10.30,12.35,4.00,7.30,10.55

సాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00PM
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45
తాక్కూలి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM
రంగ ఎ/సి - జీడిమెట్ల 2.00,9.15PM
MOVIETIME ప్లైమూల్-సనత్‌నగర్ 11.00,2.30,6.00,9.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.45,1.15PM
Cinepolis లులు మాల్- కూకట్‌పల్లి 10.00,1.35,4.00,7.25,10.50
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి 12.15,7.00PM
Cinepolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.15,1.50,6.35,10.10
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.35,7.35,11.10
Cinepolis సుధ - శాలిబండ 7.10PM
లక్ష్మీపరమేశ్వరి- మియాపూర్ 11.00,2.45,6.30,10.15
ASIAN పీవీఆర్ స్క్వేర్ -ఉప్పల్ 10.20,1.35,4.40,7.30,10.45
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.25,12.50,4.05,7.35,10.20
అపర్ణ - నల్లగండ్ల 12.45
పీవీఆర్ప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.15,1.20,7.20,10.35
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.00,3.55,7.15,10.35

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.15,2.30,6.00,9.15
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.15,6.00,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.15
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.00,1.15,4.20,7.20,10.40
పీవీఆర్-ఆర్.సి.పురం 10.30,4.40,7.30,10.45
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
పద్మప్రియనరాధిక- కాప్రా 10.25,1.15,4.20,7.25,10.35
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.40,6.10,9.40
టివోలి టివోలి - సికింద్రాబాద్ 11.30,3.15,7.00,10.40
ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.00,5.15,7.45,10.30
జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.05,4.20,7.30,10.40
విజయలక్ష్మి-ఎల్‌బీనగర్ 1.40PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.45
జీపీఆర్-కూకట్‌పల్లి 10.15,1.15,4.15PM
GLOBAL CINEMAS LLP

5 నెలల కనిష్టానికి ఐఐపీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: దేశీయ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) ఈ జూన్‌లో 5 నెలల కనిష్టాన్ని తాకుతూ 4.2 శాతంగానే ఉన్నది. జనవరి తర్వాత ఇప్పుడే ఆ స్థాయి గణాంకాలు నమోదయ్యాయని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. ఇక గనులు, విద్యుత్తు రంగాలు బాగున్నా.. కీలకమైన తయారీ రంగం నెమ్మదించింది.

జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.54%

రిటైల్ ద్రవ్యోల్బణం గత నెల ఐదేండ్ల కనిష్టానికి తగ్గింది. జూలైలో 3.54 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో ప్రకటించింది. 2019 సెప్టెంబర్‌లో 3.99 శాతంగా నమోదైంది. మళ్లీ ఇప్పుడే ఆ స్థాయి కంటే తక్కువకు చేరింది. ఇక అంతకుముందు నెల జూన్‌లో ఈ వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం రేటు 5.08 శాతంగా ఉండగా, నిరుడు జూలైలో 7.44 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం కొంతమేర అదుపులోకి రావడం కలిసొచ్చింది. మరోవైపు తాజా గణాంకాలతో ఆర్బీఐ రాబోయే ద్రవ్య సమీక్షల్లో వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న ఆశలు చిగురిస్తున్నాయి.

డిపాజిట్ వాపస్

ముంబై, ఆగస్టు 12: డిపాజిట్ చేసిన 3 నెలల్లోగా అత్యవసర పరిస్థితి అంటూ డిపాజిటర్లు వస్తే ఆ మొత్తాన్నీ వెనక్కి ఇచ్చేయాల్సిందేనని ఎన్‌బీఎఫ్‌సీలకు ఆర్బీఐ సోమవారం స్పష్టం చేసింది. అయితే వడ్డీ చెల్లింపులుండవు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఇది అమల్లోకి రానున్నది.

పీఎన్‌బీ బ్రెయిలీ కార్డ్

పీఎన్‌బీ.. అంతః దృష్టి బ్రెయిలీ డెబిట్ కార్డును అందుబాటులోకి తెచ్చింది. చూపులేని వారికోసం దీన్ని పరిచయం చేసింది. రూపే నెట్‌వర్క్‌పై ఇది లభిస్తుంది.

అప్‌ట్రెండ్‌లో బంగారం-వెండి

- **4 రోజుల్లో తులం రేటు రూ.1,310 పైకి**

న్యూఢిల్లీ, ఆగస్టు 12: బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.270 ఎగిసి రూ.70,580ని తాకింది. 22 క్యారెట్ రూ.250 ఎగబాకి రూ.64,700గా నమోదైంది. దీంతో గడిచిన నాలుగు రోజుల్లో తులం మేలిమి పుత్తడి ధర రూ.1,310 పెరిగినట్టైంది. ఆభరణాల పసిడి సైతం రూ.1,200 పుంజుకున్నది. ఇక ఢిల్లీలో 99.9 స్వచ్ఛత కలిగిన గోల్డ్ రేటు రూ.200 పుంజుకొని రూ.72,350గా ఉన్నది. 99.5 స్వచ్ఛతతో ఉన్నది రూ.72,000గా నమోదైంది. ఇదిలావుంటే వెండి ధర రూ.1,000 అందుకుని రూ.83,500ను చేరింది. హైదరాబాద్‌లో రూ.87,500 పలికింది. అంతర్జాతీయంగా చూస్తే ఔన్సు గోల్డ్ రేటు 8.40 డాలర్లు పెరిగి 2,481.80 డాలర్లుగా ఉన్నది. ఔన్సు వెండి 28.01 డాలర్లుగా నమోదైంది. కొనుగోలుదారులు, ఆభరణాల తయారీదారుల నుంచి పెరిగిన డిమాండే ధరలను పరుగులు పెట్టిస్తున్నాయని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు.

కొండంత నష్టం.. గోరంత పరిహారం

- జాతీయ రహదారి నిర్మాణంలో రైతులకు తీరని అన్యాయం
- ఆవేదనలో భూ బాధితులు • న్యాయం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

563 జాతీయ రహదారి నిర్మాణంలో హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి రైతులకు తీరని అన్యాయం జరిగింది. వరంగల్-జగిత్యాల రహదారిని జాతీయ రహదారిగా ఆరేండ్ల క్రితం కేంద్రం ప్రకటించగా.. ఈ మేరకు రెండేళ్ల క్రితం పనులు మొదలయ్యాయి. దీని కోసం ప్రభుత్వం భూమి సేకరించగా బాధితులకు పరిహారం చెల్లించింది. అయితే, రహదారి పొడవునా చాలా చోట్ల అన్యాయం జరిగినట్టుగానే పెద్దపాపయ్యపల్లి రైతులకు కూడా కొండంత నష్టం వాటిల్లింది. పరిహారం మాత్రం గోరంత ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. దీంతో తమకు చాలా అన్యాయం జరిగిందని భూ బాధితులు వాపోతున్నారు. న్యాయం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు.

- హుజురాబాద్, ఆగస్టు 12

కొత్తగా నిర్మిస్తున్న 563జాతీయరహదారి

మార్కెట్ విలువ రూ.4 కోట్లకు పైనే..

జాతీయ రహదారి నిర్మాణం కోసం పెద్దపాపయ్యపల్లి రైతుల దగ్గరి నుంచి ప్రభుత్వం దాదాపు 33 ఎకరాల వ్యవసాయ భూమిని సేకరించింది. ఇందులో తక్కువలో తక్కువ ఎకరం విలువ రూ.కోటి నుంచి రూ.4 కోట్ల వరకు మార్కెట్‌లో ధర పలుకుతున్నది. అయితే, ప్రభుత్వం ఎకరానికి రూ.1 8లక్షలు మాత్రమే ఇవ్వడంతో రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారు. ముఖ్యంగా పరకాల రోడ్డు వెంబడి ఉన్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇక్కడ ఎకరానికి మార్కెట్ విలువ ప్రకారం రూ.4 కోట్లకు పైనే పలుకుతోంది.

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

పెద్దపాపయ్యపల్లి రైతుల దగ్గరి నుంచి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం ఆరేండ్ల క్రితం భూమిని సేకరించగా.. రెండేళ్ల క్రితం నుంచి రోడ్డు పనులు మొదలయ్యాయి. పెద్దపాపయ్యపల్లి రైతులకు భూ పరిహారం చెల్లింపులో చాలా అన్యాయం జరగడంతో తమకు న్యాయం చేయాలని నష్టం జరిగిన కొందరిలో 24 మంది రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. పరిహారం పెంపు కోసం ఎక్కని కార్యాలయం మెట్లు లేవు. కలవని ప్రభుత్వ అధికారి లేరు. తహసీల్దారు నుంచి మొదలు కలెక్టర్ వరకు కలిసినా ఇప్పటి వరకు వీళ్ల సమస్యకు పరిష్కారం దొరకలేదు.

ప్రభుత్వమే న్యాయం చేయాలి

జాతీయ రహదారి నిర్మాణంలో నేను చాలా నష్టపోయా. ప్రభుత్వమే న్యాయం చేయాలి. నాకున్న వ్యవసాయభూమిలో ఎకరం 13 గుంటలు పోయింది. ఉన్న మూడెకరాల భూమి రోడ్డుకు రెండు వైపులా ఉంది. దీంతో వ్యవసాయం చేయడం ఇబ్బందిగా ఉంది. రూ.7.95 కోట్ల వరకు నష్టం జరిగితే ప్రభుత్వం మాత్రం రూ.24 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చింది. మాకు న్యాయం చేయకుంటే రోడ్డు పనులను అడ్డుకుంటాం.

- పోరెడ్డి విజేందర్‌రెడ్డి, రైతు

రూ.15.90 కోట్ల నష్టానికి ఇచ్చింది రూ.50 లక్షలే..



జాతీయ రహదారి నిర్మాణంలో నా వ్యవసాయ భూమి 2.26 ఎకరాలు పోయింది. దీని విలువ మార్కెట్‌లో దాదాపు రూ.15.90 కోట్ల వరకు ఉంటది. ప్రభుత్వం మాత్రం రూ.50 లక్షల పరిహారమే చెల్లించింది. మాకు జరిగిన అన్యాయంపై అధికారులను కలిసినా పట్టించుకోలేదు. ప్రభుత్వం పునరాలోచన చేసి నాకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలి.

- నరెడ్ల సరోత్తంరెడ్డి, రైతు

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి



భూ పరిహారం విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకోవాలి. నాకున్న భూమిలో ఎకరం 33 గుంటలు అధికారులు లాక్కున్నారు. మార్కెట్‌లో దీని విలువ రూ.7.3 కోట్లు ఉంటది. ప్రభుత్వం మాత్రం రూ.33లక్షల పరిహారం అందజేసింది. ప్రభుత్వం స్పందించకపోతే పనులను జరగనివ్వం.

- కంకణాల రాజ్‌కుమార్‌రెడ్డి(రైతు)

నిధులు వచ్చేనా.. పనులు జరిగేనా?

- నగరంలో నిలిచిన అభివృద్ధి
- కానరాని పట్టణ ప్రగతి నిధులు
- నేడు బల్దియా సర్వసభ్య సమావేశం

కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 12 : కరీంనగర్‌లో సీఎం అక్యూరెన్స్ నిధులతో మొదలుపెట్టిన అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో నగరంలోని అనేక డివిజన్లలో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే కార్పొరేటర్లు అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయితే, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రుల నుంచి హామీలు తప్ప పనులు మాత్రం మొదలు కాలేదు. ముఖ్యంగా సంబంధిత కాంట్రాక్టర్‌కు సీఎం అక్యూరెన్స్ కింద చేపట్టిన పనులకు బిల్లులు రావాల్సి ఉండడం.. అవి వస్తేనే మిగిలిన పనులు చేస్తామని అంటున్నట్టు బల్దియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ మేరకు నిధులు ఎప్పుడు వస్తాయోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పలు డివిజన్లలో రోడ్ల సమస్యలపై వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు సైతం నిరసనలు చేపట్టారు. కాగా, ఇప్పుడు సర్వసభ్య సమావేశంలోనూ ఈ సమస్య చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాగా, ఈ చర్చ ఏ మేరకు సాగుతుందోన్న ఆసక్తి నెలకొంది.

నేడు సర్వసభ్య సమావేశం

కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం11 గంటలకు మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన నిర్వహించనున్నారు. కాగా, ఈ సమావేశానికి సంబంధించి ఇప్పటికే 84 అంశాలతో ఎజెండా అందించారు. కాగా, వీటిలో ఎక్కువ జనరల్ ఫండ్‌తో చేపట్టే వివిధ అభివృద్ధి పనులు ఉన్నాయి. గతంలో ప్రతి నెలా మున్సిపాలిటీలకు పట్టణ ప్రగతి కింద నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరయ్యేవి. కాగా, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ నిధుల విషయంలో ఎలాంటి ముందడుగు పడలేదు. దీంతో ఈ ప్రభుత్వం ప్రతి నెల మున్సిపాలిటీలకు 'పట్టణ ప్రగతి నిధులు ఇస్తారా? లేదా?' అన్నది తెలియకుండా పోయింది. ఈ క్రమంలో సమావేశంలో సీఎం అక్యూరెన్స్ నిధులు రూ.132 కోట్లతో చేపట్టి మధ్యలోనే ఆపివేసిన రోడ్ల పనులు, చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై జోరుగా చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే ఇటీవల స్మార్ట్‌సిటీ, చౌరస్తాల అభివృద్ధి పనుల్లో అవినీతిపై విమర్శలు ఎక్కువగానే వస్తున్నాయి. దీంతో వీటిపైనా సభ్యులు సభలో చర్చకు తీసుకువచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు తర్వాత మొదటిసారిగా జరుగుతున్న సమావేశం కావడం.. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లతో సమావేశం జరుగుతుండడంతో ఎలాంటి చర్చ సాగుతుందన్న ఆసక్తి నెలకొంది.

BLOCKBUSTER నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

మైథ్రి జగదాంబ - ఘట్‌కేసర్
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
SVC ఈశ్వర్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
సెన్సేషన్ ఎ/సి- ఖైరతాబాద్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ - కాచిగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
రామకృష్ణ ఎ/సి - అబిడ్స్
సంపూర్ణ - వనస్థలిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
సర్తకి ఎ/సి - మల్కాజ్‌గిరి
తాక్కూలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
సంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం

PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట
PVR ఇనిఆర్బిట్‌మాల్- మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్- ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్